# ఉగాది సరసాలు ★

రచన:
బులుసు సోమయాజులు

'అవునా' అనిపిలిచింది రత్తమ్మ భర్తని.

'వస్తునా' అని జబాబు. రాస్తున్న కాగితాలు అక్కడే వుంచి కళ్లజోడు తీసి పెట్టెలోపెట్టి వచ్చాడు.

'ఏమండీ! మరి! యివ్వాళ ఉగాదికదా! ఏ పిండి వంటచేయమన్నారు. యీరోజున ఏం తింటే దాన్ని సంవత్సరం పొడవునా తింటూవుంటాం'

'ఏడిశావ్‌లే! నీసొద మరీ బాగుంది, యిదా సంగతి. రాస్తున్న అర్జంటు కాగితాలు పారేసి ఏమిటో యీఎమర్జెన్సీ కాల్ అని పరుగున వచ్చాను. తీపిసామాను చేసికోడానికి వీల్లేకుండా పంచదార ప్రజలకు దూరంచేసింది కాంగ్రెసు ప్రభుత్వం. కొంతకు కొంత అందుబాటులో వుండేది కంట్రోలుకుపూర్వం. యిప్పుడో చంటిపిల్లకైనా గుప్పెడు దొరకదు. రేషనింగుపెట్టి నాలుగు అవున్సులు బియ్యం యిస్తున్నారు. గోధుమలకి ప్రత్యేక పెర్మిట్లు మనకి దొరకవు గొప్పవారికి తప్ప. వాళ్ళనోళ్ళు రుచికి నోచుకున్నాయి. పోనీ ఖాతాదారు వెంకయ్య మైదాపిండి, నూక అమ్ముతున్నాడంటే మొన్నే కదా కేసుపెట్టి రూ 500/- లు జుల్మానా వేశారు. ఏంపెట్టి పిండివంట చేస్తావు నీశ్రాద్ధం!

"ఉగాదిపండగనాడు యీ తిట్లేమిటి, యీఉపన్యాసం ఏమిటి! నేను ఏ ధోరణిలో మాటలాడుతున్నాను, తమ ధోరణి ఏమిటి'' ఒళ్ళుమరచి పరాకు చిత్తగించి మాటలాడుతున్నారా! యిక పంచాంగం కట్టిపెట్టండి. కొంచం పొడిగించారా కమ్యూనిస్టు అంటారు కొంచం తగ్గండి.

ఆఁ! ఏడిశావ్! తగ్గడమేంటి ఒళ్ళు మండుతూంది. పరిస్థితులు తిలకిస్తే చాలా విచారకరంగావున్నాయి. ప్రభుత్వ వైఖరిని విమర్శచేస్తే కమ్యూనిస్టా! బాగుంది. యిదంతా ఫాసిస్టువిధానంలా వుంది.

"ఈ వరస ఏమీ బాగులేదండి! ఏదో వుపాయం ఆలోచించండి. ఎలాగ మరి పిల్లలవాళ్ళమా నాలుగిళ్లల్లో పిండివంటలు చేసుకుంటూవుంటే పిల్లలు పీక్కు తింటారు. వాళ్ల గోల భరించగలమా. యిన్నాళ్లయి కాపురంచేస్తు యీపాటి గ్రహించలేదు టండీ!"

అంతా శ్రాద్ధ యోగ్యంగా వుంది! అన్నిటికీ దుడ్డు యిల్లే. ఉంటేనా కొండమీద కోతి దిగివస్తుంది. చూపిస్తా చూడు నా తఢాఖా. పది రూపాయలు యీవాళ వుంటే సంవత్సరం పనిచేస్తే మూడు రూపాయలు ఇంక్రిమెంటు-యీలోపల యింకోపిల్ల సంసారంలో పెరుగుదల.

"మీరు రేడియోలో వుపన్యాసాలు యిస్తే బాగుంటుంది గాని యీ గుమాస్తానౌఖరీ ఏమిటి మీపాలిటి! ఏదో "వాగే" వుద్యోగం సంపాదించండి నాలుగురాళ్ళు ఎక్కువ తేగలరు."

"చాల్లే మితిమీరి పోతున్నాది నీవాగుడు" అని తన పని అరుమూడు అవుతున్నాదని గ్రహించి నాలు గడుగులు ముందుకు వేశాడు.

"అయితే ఏమీ తేల్చకుండా యీ లేచిపోవడం మీ దగ్గరే చూశా! ఎలాగో అరవీశ పంచదార వీశ గోధుమపిండి నా యదాన్న కొట్టండి. యీ రోజుకి దయచేసి......యీ రోజు గడుస్తుంది. మళ్ళా ఆరు నెలలదాకా ఏ పండుగా లేదు లెండి."

"చాల్లే! చెప్పిందంతా విని రాముడికి సీత ఏమవుతుంది అన్నాడట ఓ వాజప్ప. చేతులో కానీ లేదు. ఒకటో తారీఖు రావాలి, జీతం చేతిలో పడాలి. అంతవరకు నేనో ఫకీరుని! ఏదో యింట్లోవున్నవాటితో సరిపెట్టి ఏం వండినా సరే నాకు అభ్యంతరం లేదు"

కాదండీ! కొంచం! నామాట యీవాళకి వినండి.

"పోదూ! నీ సోదీ నువ్వూ! పాతకాలంనాటి చాదస్తాలకి దాసులం కాకపోతే. యీరోజులకి తగినట్లు మారుతే మంచికాదూ. బెల్లం కొనితెస్తాను శనగపప్పు ఉందికాబోలు. బూరిలు పిల్లలకి పండిపెట్టు చాలు. యిక్కడతో యీవిధముగా ఉగాదిని తరుముదాం.


## జీవా

[స్టమక్ పవుడర్ ఆపరేషన్ అవసరంలేకుండా చికిత్స]

సకలవిధములగు కడుపునొప్పులున్న Appendicitis అను కడుపునందు ఏర్పడు వ్యాధినిన్ని కడుపునందు గలుగు



రణములు, గడ్డలు మొదలగు వాటిని కడుపును ఆపరేషను చేయకనే ఈఔషధము వుత్తరవాదముతో గుణపరుచును. ఈఔషధమును మలయాళ అష్టాంగ హృదయము ననుసరించి మిక్కిలి ప్రయాసపడి తయారు చేయబడినది. ఈ ఔషధము అల్‌సిర్, మలబంధం, పుల్లతేనుపు, పేగుల ద్వారాకలుగు అనేకవ్యాధులు, గుల్మం, భోజనమునకు మునుపో లేక తరువాతనో గలుగు కడుపునొప్పి మొదలగు అనేక సంకటములను ఖండితముగా గుణపరుచును. దీనివిషయమై విశేషముగా చెప్పనేల ఒకతూరి తెప్పించి భుజించిన యదార్థము తెలియును. సుఖపడవచ్చును.

30 దినముల 60 పూటలమందు క్రియం 2—8—0

ధనలక్ష్మి అండు కంపెని,

నెం. 6, లాయర్ చిన్నతంబి మొదలి వీధి, మద్రాసు.